

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం। 10 జూలై 2025

పేజీలు 8


# జిల్లాలో నకిలీ ఫిజియోథెరపిస్టులదే హవా..?

- బిపిటి చదవకుండానే రోగులకు ఫిజియోథెరపి చేస్తున్న వైనం
- నాలుగున్నరేండ్ల బిపిటిచదవకుండానే క్లినిక్‌లు ఏర్పాటు
- సర్టిఫికెట్, డిప్లొమా, డిస్టెన్స్ కోర్సులతో మరికొందరు..!
- పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లాలో నకిలీ ఫిజియోథెరపిస్టుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. బ్యాచిలర్‌ఆఫ్ ఫిజియోథెరపీ(బీపీటీ)విద్యార్హతలు లేకుండా నేఫిజియోథెరపిస్టులుగా చెలామణీ అవుతున్నారు. నంద్యాల పట్టణం, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లె, డోన్, తదితర ప్రాంతాల్లో అర్హత లేకుండానే పిజియోథెరపిస్టులుగా కొనసాగుతున్నారు. మెడికల్ అండ్‌హెల్త్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణలేకపోవడం మిగతా 2లో

## పల్లె పొమ్మంది..
# పట్నం రమ్మంది..!



పనులు లేక వలసలు వెళ్తున్న ప్రజలు

# నేడే మెగా పిటిఎం 2.0

- జిల్లాలోని 2253 విద్యాలయాల్లో పిటిఎం
- తల్లి పేరుతో మొక్కను నాటనున్న విద్యార్థులు
- ప్రజా ప్రతినిధులకు ,పూర్వ విద్యార్థులకు ఇప్పటికే అందిన ఆహ్వానాలు
- అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశాం..డిఈఓ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** నేడు కర్నూలు జిల్లావ్యాప్తంగా 2253 విద్యాసంస్థలలో మెగా పేరెంట్ టీచర్ 2.0మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల స్నేహభావ వాతావరణంలో విద్యార్థి యొక్క భవిష్యత్తును రూపొందించేందుకు ఈ మెగా పిటిఎం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు కళాశాలలోని విద్యను అభ్యసిస్తున్న 454275మంది పిల్లలు, 15316 మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో తల్లి పేరుతో మొక్కను నాటేందుకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మిగతా 2లో




## నేడే గురు పౌర్ణమి
# మహోత్సవం

- అసలు గురువు అంటే ఎవరు..?

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** గురుఃబ్రహ్మః గురుఃవిష్ణుః గురుర్దేవో మహేశ్వరః అని గురువుకి త్రిమూర్తులతో సరిసమానమైన స్థానాన్ని ఇచ్చిన సంస్కృతి మనది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అని తల్లిదండ్రుల తర్వాత గురువుకు పంచిన సంప్రదాయం మనది. కానీ నేడు మారుతున్న జీవన విధానం, సామాజిక పరిస్థితులు గురు స్థానాన్ని పలుచన చేస్తున్నాయి. సినిమాలో అయితే గురువు కమెడియన్లుగా, బఫూన్లుగా చివరికి బ్రోకర్లుగా కూడా చూపిస్తున్నారు. పవిత్రమైన గురు శబ్దాన్ని 'హలో గురూ' అంటూ అపరిచితులను పిలిచే సంభోదనా పదంగా మార్చి వేసారు. 'గు' కారో అంధకారస్య, 'రు' కారో తన్నిరోధకః!! అంటే అర్థం, గు అంటే అజ్ఞానం.. రు అంటే తొలగించువాడు అని. మిగతా 2లో






# నేడే మెగా పిటీఎం 2.0

(మొదటి పేజి తరువాయి)

పాటు మండల విద్యా శాఖ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు. ఇప్పటికే సంబంధిత మండల విద్యా శాఖ అధికారులతో పాటు ప్రధానోపాధ్యాయులు మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను పాఠశాలకు రావాలంటూ ఇప్పటికే ప్రత్యేకంగా ఆహ్వానులకు కూడా అందచేశారు. వీరితో పాటు జిల్లాలోని ప్రజాప్రతినిధులకు సైతం అధికారులు ప్రత్యేక ఆహ్వానం అందించారు. రాష్ట్ర విద్యా శాఖ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గ్రీన్ పాస్ పోర్ట్ పేరుతో మొక్కలను సంరక్షించే పుస్తకాన్ని అందిస్తున్నారు.



గ్రీన్ పాస్‌పోర్టు చిత్రం

**గ్రీన్ పాస్‌పోర్టు అంటే మీకు తెలుసా :** పాస్ పోర్టు అంటే అందరికి ముందుగా గుర్తు వచ్చే ది విమాన సర్వీసులో వాడే పుస్తకముగా తెలుస్తుంది. అయితే రాష్ట్ర విద్యా శాఖ మాత్రం విన్నూతంగా గ్రీన్ పాస్‌పోర్టును ప్రవేశపెట్టింది. గ్రీన్ పాస్ పోర్టు అంటే మెగా పిటిఎంలో భాగంగా తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రతి విద్యార్థి కి గ్రీన్ పాస్‌పోర్టు పేరుతో మొక్కను నాటడంతో పాటు సంరక్షిం చేందుకు వీలుగా సూచనలు పొందుపరిచారు.

**అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనే విద్యాలయాల వివరాలు ఇలా :** మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు జిల్లాలోని అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు వారి వారి నియోజకవర్గాల్లో పాల్గొంటున్నా రు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా కోడుమూరు నియోజకవర్గంలోని పులకుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జాయింట్ కలెక్టర్ బి నవ్య కర్నూలు నియోజకవర్గంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, కర్నూలు ఎంపి నాగరాజు కర్నూలులోని కెవిఆర్ జూనియర్ కళాశాలలో, మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాలలో హాజరవుతుండగా, పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు పత్తికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ నందు హాజరవుతుండగా, కోడుమూరు ఎమ్మె ల్యే బొగ్గుల దస్తగిరి సి బెళగల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వీవర్స్ కాలనీలో, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ తుంగభద్రలో, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పట్టణంలోని నెహ్రూమెమోరియల్ మున్సిపల్ హైస్కూల్ నందు, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి జిల్లా పరిషత్ హైస్కూ ల్ గర్ల్స్ ఆలూరు నందు, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి గడివేము ల మండలంలో లేదా పాణ్యం మండలంలో హాజరవుతున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారులు తెలిపారు.

**గతేడాది కంటే మెరుగ్గా నిర్వహిస్తాం : జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ :** గతంలో నిర్వహించిన పిటిఎం కంటే మెరుగుగా మెగా పిటిఎం 2.0 నిర్వహిస్తామని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో పిటిఎం కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమా నికి హాజరయ్యే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు జోన్ ఫోర్ పరిధిలోని మధ్యా హ్న భోజన పథకం మెనూ అందించేందుకు ఇప్పటికే ఆదేశాలను అందచేసినట్లు వివరించారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో మెగా పిటిఎంకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


డిఈఓ శామ్యూల్ పాల్

# నేడు గురుపౌర్ణమి మహోత్సవం

(మొదటి పేజి తరువాయి)

అసలు గురుపౌర్ణమి సంప్రదాయం మన వాతావరణ, జీవన విధా నం అనుసరించి ఏర్పడినది. ఆషాఢ మాసంలో వర్షాలు, వ్యవసాయ పు పనులు ఆరంభమై, అందరూ ఇంటిపట్టునుండడం, గురువులు చాతుర్మాస దీక్ష వహించి ఉండడం విద్యాభోదనకు, అధ్యయనముు కు అనుకూలమైన కాలం. పూర్వం గురుకుల సాంప్రదాయం కావున గురువును తగురీతిగ సత్కరించి, పూజించి వారి పిల్లలను గురువు సంరక్షణలో వదిలి వెళ్లేవారు. అదే కాలక్రమంలో గురుపౌర్ణమి, గురు పూజోత్సవంగా రూపాంతరం చెందినది. వ్యాసం వశిష్టన ప్తారం శక్తేః పౌత్రమకల్మషమ్! పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్!!

**వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే!! :** విష్ణువు 21 అవతారాలలో 17వ అవతారమైన కృష్ణద్వైపాయనుడు వేద విభజన చేసి వేదవ్యాసుడైనాడు. ఆయన పేరుతో ఏర్పడిన వ్యాసపూర్ణిమ తరు వాతగురుపూర్ణిమైఅసలుమూలరూపాన్ని, ఔన్నత్యాన్ని కోల్పోయింది. నేడు అసలు వ్యాస మహర్షిని తలచే వారే లేరు. బ్రతుకు తెరువుకు నాలుగు గారడివిద్యలు, కనికట్టు నేర్చిన ఫకీర్లని, బాబాలని దేవుళ్లని చేసాం. నలుగురు శిష్యులను వెనకేసుకుని, రంగు రంగుబట్టలు, విచిత్ర వేషధారణ వేసే అమ్మలు, భగవాన్‌లు, స్వామీజీలను గురువు లని, దైవాలని చేసి ఏమాత్రం జ్ఞానాన్ని, మోక్షాన్ని కలుగచేయని వ్యక్తి పూజలో విలువైన కాలం వ్యర్థం చేసుకుంటున్నాం. బోయ నుండి మహర్షిగా ఎదిగి, రామాయణ మహాకావ్య రచన చేసిన ఆది కవి వాల్మీకి మనకి గురువు..అష్టాదశ పురాణాలు, పంచమ వేదం మహాభారతం రచించిన సాక్షాత్తు విష్ణు స్వరూపుడు వేదవ్యాసుడు మనకి గురువు..వైష్ణవ ఆగమాలలో విశిష్టమైన శ్రీ వైఖానస ఆగమాన్ని రచన చేసిన విఖనసాచార్యుల వారు మన గురువు..వీరి ఆగమానుసారం కలియుగ వైకుంతం తిరుమలలో స్వామి వారి నిత్యార్చనాది బ్రహ్మోత్సవ పర్యంతం సేవలు జరుగుతున్నాయి. బృగు, అత్రి, మరీచి, కశ్యప మహర్షులు విఖనస మునీంద్రుల శిష్యా గ్రగణ్యులు. 32సం॥ల అతి పిన్న వయసులోనే ఆసేతు హిమాచలం పర్యటించి, అష్టాదశ శక్తి పీఠాలను ప్రతిష్టించి, వందలాది అవైదిక మతాలను ఖండించి హైందవ ధర్మానికి పునర్జీవం పోసి, శివతత్వం చాటిన ఆదిశంకరులు మన గురువు..నేడు మనకు లభ్యమవుతున్న అనేక దేవి దేవతల స్తోత్రాలు, పూజా విధానాలు వంటి ధార్మిక సాహిత్యం ఆదిశంకరులు అందించినది. సమాజంలోని ఛాందస భావనలు రూపుమాపి, అష్టాక్షరి మహామంత్రమైన ఓం నమో నారాయణాయ మంత్రాన్ని అన్ని వర్ణాలకు అందించి వైష్ణవ తత్వాన్ని తెలియచేసిన భగవాన్ రామానుజులు మన గురువు..ఇంత విశిష్ట గురు పరంపర మనకుండగా, మఖలో పుట్టి పుబ్బలో మాయమయ్యే చిల్లర గురువులు మనకేల...!!

# ప్రసన్నకుమార్‌రెడ్డి పై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు

**ఏపిఎస్ఎస్‌డిసిఎల్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**

మహిళలను గౌరవించడం సామాజిక సభ్యత, సంస్కారం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ మహిళలను ఆడబిడ్డలుగా భావించే సంస్క ృతి మనదని, గౌరవప్రదంగా జీవించే హక్కు పౌరులందరికీ మన రాజ్యాంగం కల్పించిందన్నారు. కానీ వైయస్ఆర్‌సిపి నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్యపదజాలంతో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారన్నారు. మహిళలు పిశాచులు, సంకరజాతి అని సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్రంలోని మహిళలు వైశ్యలంటూ వైసిపి ఉగ్రవాదులు నిస్సిగ్గుగా, అత్యంత అవమానకరంగా మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి స్పందించకుండా ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడు సొంత పార్టీ నేతలతో మహిళా ఎమ్మెల్యేపై విష ప్రచారానికి తెరలేపారని, మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసిపి దిగజారుడుతనానికి పరాకాష్ట అన్నారు. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అశ్లీల పదజాలాన్ని ఖండించడానికి కూడా వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు రాకపోవడం మహిళలను అవమానించడమేనన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కావున వైసిపి నేత ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి బేషరతుగా మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. మహిళాలోకాన్ని కించపరిచే వారిని ఎట్టి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం సహించదన్నారు.

# జిల్లాలో నకిలీ ఫిజియోథెరపిస్టులదే హవా..?

(మొదటి పేజి తరువాయి)

కారణంగానేఇలాంటి పరిస్థితులునెలకొంటున్నాయి.వీధికొక ఫిజియోథెరపీ క్లినిక్ నంద్యాల జిల్లా కేంద్రంలో పాటు పలు పట్టణాలలో వీధి వీధికి ఫిజియోథెరపీ క్లినిక్ లు వెలుస్తున్నా యి. ఫిజియోథెరపీ క్లినిక్ పెట్టాలంటే గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి నాలుగున్నర సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ(బిపిటి) పూర్తి చేసి ఉండాలి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి తప్పనిసరి. కానీ జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి లేకుండానే కొందరు ఫిజియోథెరపీ క్లినిక్ లు నిర్వహిస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు :** అర్హత లేనివారు జిల్లాలో ఫిజియోథెరపీ క్లినిక్‌లు ఏర్పాటుచేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వివిధ సంస్థల ద్వారా సర్టిఫికెట్, డిప్లొమా, డిస్టెన్స్ చేసినవారు,సీనియర్ల దగ్గర పనిచేస్తూ అనుభవం సంపాదించినవారు ఎలాంటి సర్టిఫికెట్లు, పర్మిషన్లు లేకుండానే ఫిజియోథెరపిస్టులుగా ప్రాక్టీస్ చేస్తున్నారు. మరి కొందరు పేషెంట్లకు హెూమ్ సర్వీస్లు అందిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని హాస్పిటళ్ల లో రిజిస్ట్రేషన్ ఒకరి పేరిట ఉంటే, వారి స్థానంలో అర్హత లేని వేరొకరు పనిచేస్తున్నారు. నడుము నొప్పి, మెడ నొప్పి, మోకాళ్ల నొప్పులు, డిస్క్ పెయిన్,సయాటికా, స్పాండిలైటిస్ వంటితీవ్రమైన సమస్యలకు తెలిసీ తెలియని ట్రీట్మెంట్ అందిస్తూ పేషంట్లను మరింత ప్రమాదములోకి నేడుతున్నారు. ఇప్పటికైనా వైద్యారోగ్యశాఖఅధికారులు ఫిజియోథెరపీ క్లినిక్‌లను తనిఖీ చేసి,అర్హత లేనివారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పల్లె పొమ్మంది..పట్నం రమ్మంది..!

**- పనులు లేక వలసబాట పట్టిన ప్రజలు - నిట్రవట్టి,విరుపాపురం గ్రామాలు తెలంగాణకు వలసబాట**

**హాలహర్వి,మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలో వర్షాలు ,ఉపాధి లేక ప్రజలు తెలంగాణ, బెంగుళూరు తదితర ప్రాంతాలకు వలస వెళ్ళడానికి సిద్ధం అయ్యారు.హాలహర్వి మండ లంలో దాదాపుగా నిట్రవట్టి,విరుపాపురం నుండి 80 కుటుంబాలు, తెలంగాణ,కర్నాటక కు ఉపాధికోసం వలస వెళ్తున్నారు. మండలంలో నిట్రవట్టి గ్రామంలో వ్యవసాయ పనులు లేక మరో వైపు వర్షాలు లేక ప్రభుత్వం ఉపాధి పనులు కల్పించకపోవడంతో చాలా కుటు ంబాలు తెలంగాణకు వలస వెళ్లారు. ఉపాధి కూలీలతో పాటు స్కూలుకు వెళ్లే తమ పిల్లల ను కూడా పట్టణాలకు తీసుకువెళ్లే పరిస్థితి వస్తుందని తెలిపారు.మరో వారం రోజుల్లో వలస కు వెళ్లే కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని మండలంలో చాలా గ్రామాలు వెళ్లే పరిస్థితి ఉందని తెలిపారు.విరుపాపురం గ్రామం నుండి ఒక టిప్పర్ రెండు టాటా మినీ టిప్పర్‌లలో ప్రజలు వలస వెళ్లారు.. అలాగే ఉపాధి హామీ పని లేక ఉపాధి కూలివున్నా సరిగ్గా డబ్బులు ప్రభుత్వం విడుదల చేయడం లేదని అలాగే అప్పు చేసి పొలంలో విత్తనా లు వేసి నెల కావస్తున్నా ఇంతవరకు వర్షాలు రావడం లేదని వారు వాపోయారు. మండ లంలో ప్రజలు వలసలు వెళ్లకుండా ఉండాలంటే ప్రభ్యత్వం ప్రత్యామయ పనులు కల్పించా లని ప్రభుత్వాన్ని కోరారు.చాలా మంది చిన్నారులు కూడా తల్లిదండ్రులతో పాటు వలస బండి ఎక్కారు.

# మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..

**ఏఎస్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై**



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** మారక ద్రవ్యాల పట్ల విద్యార్థులు యువతులు అప్రమత్తంగా ఉండా లనితుగ్గలి ఎస్సై బాలనరసింహులు అన్నారు. బుధవారము మండల కేంద్రమైన తుగ్గిలి ఏఎస్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.విద్యా సంస్థల పరిసరాలలో పొగాకు ఉత్పత్తులు మరియు మారకద్రవ్యాల నియంత్రణ కొరకు తలపెట్టిన " ఆపరేషన్ క్యాంపస్ ఫ్రీ జోన్" స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తుగ్గలి ఏ ఎస్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన ఇప్పించడంజరిగింది.ప్రజలకు మరియు స్కూలు విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు మరి యు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలను వారికీ తెలియజేయడమైనది. విద్యాసంస్థలకు పరిసరాలలో పొగాకు ఉత్పత్తులు ఎవరైనా అమ్మిన యెడల వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోబడునని ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిప్పయ్య, ఉపాధ్యా యులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# పాతపాడు సర్పంచ్ ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పాతపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ప్రతి ఇంటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజల కు వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలకు పేదలకు అందజేయనున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెలుతుందని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహకారంతో బనగానపల్లె నియోజకర్గము ఎప్పుడు జరగనంతగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రా రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com





**ఇంటి పరిసరాలు, పారిశుద్ధ్యంకు నోచుకోని గిరి పుత్రుల ఆవాసాలు..**
**పక్క గృహాలకు నోచుకోని గిరి పుత్రులు..**
**ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే భారీ ప్రమాదాలే..?**
**గూడెంలో ఎక్కడ చూచిన పూరి గుడిసెల దర్శనాలు..**

## కనీసవసరాలకు నోచుకోని
# గిరిపుత్రులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రస్తుతం నవీన కాలంలో ఉన్న ఈ రోజుల్లో ఎటు చూసినా ఎటు వెళ్లిన ఏం మాట్లాడినా ఇంటర్నెట్, గూగుల్ నెట్, ఆన్లైన్ మార్గాలు, ఉన్న కాలంలో చాగలమర్రి మండల పరిధిలోని, డి వనిపెంట పంచాయతీ పరిధిలో ఉన్న మజరా గ్రామమైన ఢీ వనిపెంట చెంచు గూడెం లో కనీస అవసరాలు కూడా కరువైనాయంటే నమ్మశక్యం కానీ నిజాలు. ఈ గూడెం వాసులకు నేటికీ కనీస అవసరాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న విఫలమవుతున్నాయి. ఇలాంటి సంఘటనను మేజర్ న్యూస్ వెలుగులోకి తెచ్చింది. మండల పరిధిలోని ఢీ ఒనిపెంట చెంచుగూడెం సుమారు 100 గృహాల గిరి పుత్రుడు నివాసం ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరి పుత్రులకు ప్రత్యేక కార్పొరేషన్ కేటాయించి వారి అభివృద్ధికి పాటుపడుతూ ఉంటారు. ప్రభుత్వాలే కాకుండా ప్రభుత్వ ఎ తర సంస్థలైన స్వచ్ఛంద సంస్థలు కూడా మీది అభివృద్ధి కోసం పనిచేస్తుంటాయి. అయితే ఈ చెంచుగూడెంలో అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ ఇంటర్నెట్ పరు గులేస్తున్న కాలంలో గూగుల్ తో పని చేస్తున్నటువంటి ఈ కాలంలో కూడా ఆ గ్రామంలో కొట్టాలే దర్శనమిస్తున్నాయి. పక్కాగృహాలకు నోచుకోకుండా కనీసం 50 గృహాలుఉన్నాయి. గతంలో ప్రభుత్వం కలుపుకొని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనంతపురం వారి సహకారంతో పక్కా గృహాలను పూర్తిగా నిర్మించి గిరి పుత్రులకు అందజేశారు. అయినా ఇంకా ఆ గూడెంలో కొట్టాలే దర్శనమిస్తున్నాయంటే నమ్మ శక్యం కాలేదు. కానీ సంఘటన చూసిన తర్వాత నమ్మాల్సి వచ్చింది. కనీస అవసరాలకు నోచుకోవడంలో ఆ గ్రామన్ని పూర్తిగా విడిచిపెట్టారనేది నిజం. ఈ విషయంపై గిరి పుత్రులను పలకరించగా వారు అన్న మాటలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 15వ తేదీన గూడెంకు చెందిన, మల్కి మహేంద్ర,జ్యోతి సంబంధించిన గృహము కరెంటు ప్రమాదం వల్ల కాళీ బూడిదై అందులో వస్తువులన్నీ కాలడంతో కట్టుబట్టలతో బయటపడ్డారు. పక్కా గృహం లేకనే ఈ అగ్ని ప్రమాదం సంభవించింది అన్నారు. ఇప్పటికీ కనీసం అవసరాలు కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రభుత్వం భూములు ఇచ్చి గిరి పుత్రులను అభివృద్ధి చెందేలా చూడాలని ఐటిడిఏ ఫీల్డ్ అసిస్టెంట్ ఇండ్ల నరసింహుడు కోరారు.

**కాలిన గృహానికి ప్రధానమంత్రి అవార్డ్ యోజన పథకం కింద మంజూరు చేయండి.. మల్కీ మహేంద్ర దంపతులు :** పక్కా గృహాలు లేక ఈనెల 15న కరెంటు సర్క్యూట్ అయ్యి కొట్టం ఖాళీ సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం సంభవించిందని కట్టుబట్టలతో బయటపడ్డామన్నరు. కావున ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాజ్ యోజనకింద గృహాలు మంజూరు చేయాలన్నారు.

**మౌళిక పసతులు కల్పించండి..ఇండ్ల రవి గంగమ్మ దంపతులు :** కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రహరీ గోడను కంచగా ఏర్పాటు చేసి వన్య మృగాలు రాకుండా చూడాలని, ఆదర్శమైన స్కూలు ఏర్పాటు చేసి పిల్లల భవిష్యత్తును కాపాడాలని ఇండ్ల రవి గంగమ్మ దంపతులు ప్రభుత్వాన్ని కోరారు.

## పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీల అభివృద్ధిపై కోవెలకుంట్లలోని సచివాలయ సిబ్బందికి, ఏఎన్ఎంలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి గురించి ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. గ్రామాలలో పరిశుభ్రత పాటించాలని, ఎవైనా అంటురోగాలు ప్రభలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాదరావు, ఈవోపీఆర్‌డీ ప్రకాష్‌నాయుడు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

## కరపత్రాలతో ప్రచారం



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 104 బూత్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, జనసేనా నాయకులు, ఐటీడీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ కూటమి ప్రభుత్వం పథకాలను వివరించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన వారికి అందేలా చూస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాలు బాష, హుసేన్‌సాహెబ్, శంకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని నన్నూరు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కడప నుంచి హైదరాబాద్‌కు బొలెరో వాహనంలో వెళుతుండగా నన్నూరు కరెంటు ఆఫీస్ దగ్గర జాతీయ రహదారిపై పికప్ యూటర్న్‌కు బొలెరో వాహనం ఢీకొనడంతో వాహనం తిరిగిపడి అక్కడికక్కడే డ్రైవర్ మృతిచెందాడు. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడిని అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘనటపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



బోల్తా పడ్డ బొలెరో వాహనం

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చెయ్యాలని నిరసన



**బండిఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** కార్మికులను ,ఉద్యోగులను నయా బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేసి తమ డిమాండ్లను తెలియజేశారు. అనంతరం అంగన్వాడి ఆశ యూనియన్ నాయకురాళ్ళు భాగ్యమ్మ సువర్ణమ్మ సుశీలమ్మలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక హక్కులను నాలుగు కోడ్లుగా విభజించి పరిపాలన చేయాలని ఆలోచన చేస్తున్నదన్నారు. భారత కార్మిక మహాసభల సిఫారసు అనుకూలంగా స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలను సామాజిక భద్రతను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించి పర్మినెంట్ చేయాలని అలవెన్సు బెనిఫిట్ లు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు అంగన్వాడి వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్ట పడిన వారికి జిల్లా పదవులు ఇవ్వాలి

– ఎన్‌సి శివప్రకాశ్ ఆధిష్టానానికి విజ్ఞప్తి



**హొళగుంద,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి పార్టీ జెండాను మోసి పార్టీ అభ్యున్నతికి కష్టపడిన వారికి జిల్లా స్థాయిలో పదవులనున కల్పించాలని పార్టీ సీనియర్ నాయకుడు ఎన్‌సి శివప్రకాశ్ ఆధీష్టానాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన హొళగుందలో విలేకరులతో మాట్లాడారు. ఇదే ప్రస్తావనాన్ని సుపరిపాలను తోలి అడుగు సభలో కూడా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి,ఎంపీ నాగరాజు,ఆర్టీసీ ఛైర్మన్ పార్టీ పరశీలకులు పూల నాగరాజు దృష్టికి తీసుకోచ్చారు.ఆదేవిధంగా ప్రతి నెల ఫించన్ పంపిణి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఎక్కడో నలమూల ప్రాంతానికి వెల్లి ఫించన్‌ను పంపిణి చేస్తున్నారని ఆలాగే వారి సాధక బాధకలను తెలుసుకుంటున్నారని చెప్పారు.కాబట్టి ఒక్క సారీ ఈ మారుమూల హొళగుంద మండలానికి రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించాలని అప్పుడే మన మండలంలో నెలకొన్న సమస్యలు తీరుతాయని ఆయన వారిని కోరారు.ఆ మాటను సభలో ప్రస్తావించగానే పార్టీ నాయకులు,కార్యకర్తలు గట్టిగా చప్పట్లు కొట్టి ఏకిభవించారు.ఆదేవిధంగా హగరి వేదావతి నదికి ప్రాజేక్టును నిర్మిస్తే ఆలూరు నియోజికవర్గం సస్య శ్యామలం అవుతుందన్నారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన

– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళల భద్రత కోసం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌ల అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్‌లు, అంగన్‌వాడి కేంద్రాలు ఇతర ప్రదేశాలలో శక్తి యాప్ గురించి మహిళలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయడం వల్ల విద్యార్థులకు రక్షణ, భద్రత ఉంటుందన్నారు. ప్రతిఒక్కరు శక్తి యాప్‌ను ఫోన్‌లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పనిచేస్తుందన్నారు. మహిళలు శక్తి యాప్ వాట్సప్ నెంబర్ 7993485111కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్‌కు డయల్ 112, 181, 1098, 1930 మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయని 38వ వార్డు ఇన్‌చార్జి తాటికొండ బుగ్గ రాముడు అన్నారు. బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 8వ రోజు స్థానిక 38వ వార్డు వైఎస్ఆర్ నగర్‌లో నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గురించి వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుగ్గ రాముడు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గర చేసే విధంగా, ప్రజా సమస్యలు వేగవంతంగా పరిష్కరించే దిశగా న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌ల సహకారంతో 38వ వార్డులో అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్‌బాబు, చిన్న రాముడు, హిమమ్ హుసేన్,ఉజార్‌బాష, ధనుంజయుడు, శంకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందజేస్తున్న బుగ్గ రాముడు

సూర్య www.suryaa.com



# లేబర్‌కోడ్‌లు రద్దు అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తాం

**– దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం**
**– జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**



ర్యాలీగా వస్తున్న కార్మిక సంఘాల నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంతవరకు కార్మిక వర్గాలు నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్పలు అన్నారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు జిల్లా పరిషత్ నుంచి రాజ్ విహార్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను కట్టుబానిసలుగా చేసేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29రకాల చట్టాలను రద్దు చేయడం వాటి స్థానాల్లో 4రకాల నూతన లేబర్ కోడ్‌లను తీసుకురావడం బాధాకరమన్నారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు స్వాధీనం చేసేందుకు కుట్ర పన్నుతుందని అన్నారు. అనంతరం మహిళా నాయకురాలు నిర్మలమ్మ మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను రాత్రి వేళల్లో పనిచేయించడం సరైనది కాదన్నారు. ఆశావర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు ఓల్డ్‌సిటీ కార్యదర్శి విజయ్‌లు మాట్లాడుతూ శ్రామికుల శక్తులను కబలించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐబిఈ నాయకులు నాగరాజు, ఏపిజిబి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హనుమంతరెడ్డి, ఎల్ఐసి యూనియన్ కార్యదర్శి సునియా కుమార్, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు రామరాజు, ఆదినారాయణ, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాజశేఖర్ తదితరులు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం

**– కార్యకర్తలు సైనికుల్లా శ్రమిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం**
**– నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు**
**– విజయోత్సవ వేడుకల్లో నంద్యాల అభిరుచి మార్క్**



బీజేపీ జెండాతో ర్యాలీలో అభిరుచి మధు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతామని నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. బిజేపీలో కార్యకర్తలు సైనికుల్లా శ్రమిస్తే ఉన్నత శిఖరాలు చేరుకుంటామన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుగా పివిఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధ్యక్షులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ ర్యాలీలో నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు తన మార్క్‌ను చూపించారు. తానే స్వయంగా పాల్గొని ర్యాలీలో డప్పు వాయిస్తూ, చిందులు వేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. బీజేపీ జెండా పట్టుకొని జై శ్రీరామ్, భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిరుచి మధు ఫోన్‌లో మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గురజాత్, కర్ణాటక రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో శక్తి వంతంగా కావడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా శ్రమించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములు కావడంతో సంస్థాగత ఎన్నికలలో బీజేపీ సత్తా చాటుకోవాలన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సంస్థాగత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీకి తగినన్ని సీట్లు సాధించుకొని తమ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల మన్ననలను పొందాలంటే ఏమి చేయాలో ఆలోచన చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సాంప్రదాయాలు, కళలకు ప్రసిద్ధి అన్నారు. రాష్ట్ర నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలంటే సంస్థాగత ఎన్నికల్లో సత్తా సాటితే సాధ్యం అవుతుందన్నారు. నియోజకవర్గంలో సంస్థాగత ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు తప్పక పోటీ చేస్తారన్నారు. అధిష్టానం ఎవరికి సంస్థాగత ఎన్నికల్లో సీట్లు కేటాయించినా అందరి సహకారంతో ప్రతి అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు.

# వైసిపి మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కమార్‌రెడ్డి టిడిపి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఖండించా రు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఎన్నో బాధలు, కష్టాలు ఎదుర్కొని అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ముఖ్యంగా రాజకీయాల్లో ముం దుకొస్తున్నారన్నారు. రాజకీయా ల్లోకి రావాలంటే అటు ప్రజల్లో నూ ఇటు ఇంట్లో కుటుంబ సభ్యులతోనూ ఒడిదుడుకులను ఎదుర్కొని రాజకీయంగా ముం దుకు వస్తున్న మహిళలపై అస భ్యకరమైన మాటలు మాట్లాడడ ం వ్యక్తిగతవిషయాలను మాట్లా డడంమంచిది కాదుఅని ఎమ్మె ల్యే భూమా అఖిలప్రియ తెలి పారు..వైసిపి నాయకుల పద్ధతులే ఏంటో వాళ్ళ ఆలోచ న విధానాలు ఏంటో ప్రజలకు అర్థంకావట్లేదు అన్నారు.సొంత తల్లి,చెల్లిపై సోషల్ మీడియాలో అడ్డదిడ్డంగా రాయిస్తున్న సం స్కృతి వైసీపీ నాయకులదే నన్నా రు.ఇటువంటి సంస్కృతితో రాజకీయాల్లోకి రాబోయే తరా లకు ఏం నేర్పాలనుకుంటున్నారో చూడాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.ప్రసన్న కుమార్ రెడ్డి మహిళల గురించి నీచంగా మాట్లాడిన ఆ మాటల ను కూడా వెనక్కి తీసుకోలేదం టే వైసిపి నాయకులకు ఉన్న అహం అర్థం చేసుకోవచ్చు అన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేత లు సమర్థించేలా మాట్లాడడం ఎంత దౌర్భాగ్యం అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు అన్నారు.కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయ డం నీచమైన పని అని ,ఎమ్మె ల్యే ప్రశాంతి రెడ్డి కుటుంబం ఎటువంటిదో రాష్ట్రమంతటా తెలుసు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియఅన్నారు. మహిళల గురించి తప్పుగా మాట్లాడే వారి పై తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ ం ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన శిక్షలు వేసేందుకు సిద్ధంగా ఉంది అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.

# అయ్యలూరులో ఇంటింటికి సుపరిపాలన



ప్రజలకు కరపత్రం అందజేస్తున్న ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం 3, 5, 14 వార్డులలో, అయ్యలూరు గ్రామంలో బుధవారం ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ నిర్వహించారు. వార్డు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. జులై 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా ఎన్ఎండీ ఫిరోజ్ నంద్యాలలో ప్రతి వార్డుకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యలపై పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆగస్టులో ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని, ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా ఆశయానికి తూట్లు..

■ రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం
■ చిన్న వర్షానికే గుంతలు
■ అధికారుల నిర్లక్ష్యానికి ప్రజల నుండి చివాట్లు



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండలంలో గ్రామాల అభివృద్ధి చేయాలనే సందర్భంగా నిధులను సమకూర్చిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అధికారులు తూట్లు పొడిచేలా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కనీసం రెండేళ్లయిన ఉపయోగపడాల్సిన తారు రోడ్డు చిన్నపాటి వర్షానికి గుంతలు పడి దర్శనమిస్తుంది.రూ.3.25 కోట్ల రూపాయలతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద యర్రగుంట్ల కొరటమద్ది గ్రామాలకు అనుసంధానం చేస్తూ ఇటీవలే తారు రోడ్డు నిర్మించారు. స్థానిక ఎమ్మెల్యే రోడ్డును ప్రారంభించి పట్టుమని నెలరోజులు కాకమునుపే మంగళవారం కురిసిన చిన్నపాటి వర్షానికి తారు రోడ్డు గుంతలుగా పడి అక్కడక్కడ రోడ్డుపై చీలికలు ఏర్పడ్డాయి.రోడ్డు నిర్మాణం సమయంలో నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం వహించడంతో సంబంధిత కాంట్రాక్టర్ యదేచ్ఛగా చకచకా తమలపాకు మందంలో తారు రోడ్డు వేసేసారని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసహన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి వెంట పయనించిన బాటసారులు రోడ్డు నాణ్యత ప్రమాణాలు చూసి అధికారుల తీరులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి తమవంతుగా నిధులు సమకూరుస్తూ కృషి చేస్తుంటే, అధికారులకు తామేమి పట్టనట్లు వచ్చామా వెళ్ళావా అనేలా వ్యవహరించడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తారు రోడ్డు దెబ్బతిన్న విషయంపై స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుస్తోంది.

# శ్రీషిర్డి సాయిబాబా ఆశీస్సులు అందరికీ అందాలి



బొమ్మలసత్రంలోని శ్రీషిర్డీ సాయిబాబాను దర్శనం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవికిషోర్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల బొమ్మలసత్రంలోని శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు సాయిబాబాను దర్శించుకున్నారు. గురువారం గురుపౌర్ణమి పురస్కరించుకుని ఆయన బాబాను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ షిరిడీలో నిర్మించిన ఆలయానికి ప్రతిరూపంగా నంద్యాల బొమ్మల సత్రంలో నిర్మించడం ఎంతో అద్భుతం అన్నారు. బాబా ఆశీస్సులు అందరికి ఉండాలని కోరారు. ఆయన వెంట దేశం సుధాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, అశోక్‌రెడ్డి, ఆర్డీసి భాస్కర్‌రెడ్డి, గోవిందరెడ్డి, మధుమోహన్‌రెడ్డి, అనంతలక్ష్మి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరుల హుండీ ఆదాయం రూ. 20 లక్షలు



**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారంనాడు ఆలయ అధికారి పాండురంగా రెడ్డి తనిఖీ అధికారి హరిచంద్రా రెడ్డి సమక్షంలో హుండీని లెక్కించారు. స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించినవి 20లక్షల 90వేల22వేల రూపాయలు ఈ ఆదాయం 110రోజుల కాలనికి వచ్చినట్లు ఆలయ ఈ.ఒ తెలిపారు. యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు సుంకేశ్వర రెడ్డి, భరతుడు, ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది, శ్రీరామ సేవా సమితి సేవకులు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో వేలాలు పూర్తి



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు బుధవారంనాడు వేలాలు పూర్తి అయ్యాయి. ఈ బహిరంగ వేలాల్లో అమ్మవారి శేష వస్త్రాలు (చీరెలు) బహిరంగ వేలంపాట నిర్వహించడం జరిగింది. సంవత్సర కాలానికిగాను 62లక్షల రూపాయలు బహిరంగ వేలంలో పాడగా ఫీల్డ్ కొటేషన్ ద్వార వచ్చిన పాట 75,12,369రూపాయలు ఉండగా బహిరంగ వేలం కంటే పాట హెచ్‌గా ఉండటంతో ఫీల్డ్ కొటేషన్ వేసినా జంబులయ్యను హెచ్ పాటాదారునిగా గుర్తించారు. గత సంవత్సరం కన్నా దాదాపుగా 24లక్షల56వేల358 రూపాయలు అధికంగా ఆలయానికి చేకూరింది. వీటితోపాటు లడ్డూ, పులిహోర తయారీ, పులగం బియ్యంకు జరగవలసిన వేలం పాట రద్దయ్యింది. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి, కార్యనిర్వహణ అధికారి జనార్ధన్, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయండి

**– సుపరిపాలనలో తొలి అడుగుసభలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి**



వీధులో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** టీడీపీది క్రమ శిక్షణ పార్టీ ఆధైర్య పడకండి కలిసికట్టు పని చేయండి భవిష్యత్తు ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సుపరిపాలన తోలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక ఎస్‌బి ఫంక్షన్ హాల్ మండల కన్వీనర్ తిప్పయ్య అధ్యక్షతన జరగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి తిక్కారెడ్డి మాట్లాడుతు మండలంలోని ప్రధానంగా హొళగుంద,ధనాపురం రోడ్డు,మండలం లోని ప్రజలకు తాగునీరు,రైతులకు సాగునీరు సమస్య గురించి చెప్పారని సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి తీరుస్తామన్నారు.వైసీపీ నాయకులు హాయిగా ఇండ్లలో రేస్టు తీసుకోవాలని 2029వ సంవత్సరంలో కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ఆర్టీసీ ఛైర్మన్,పరిశీలుకులు పూల నాగరాజు,ఎంపీ బస్తిపాటి నాగరాజులు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటిసి,జడ్పిటిసి స్థానాలను కైవశం చేసుకోవాలని మండల కార్యకర్తలకు తెలియజేశారు.టిడీపీలో కార్యకర్తలే అధినేతలు అని ముఖ్యమంత్రి చెప్పారన్నారు.బిజేపీ నేషనల్ కౌన్సిల్ చిదానంద మాట్లాడుతు మండలంలోని పరిశ్రమలని నిర్మిస్తే ఎంతో మందికి ఉపాధి దోరకుతుందని చెప్పారు.వేదావతి నదికి ప్రాజేక్టును నిర్మిస్తే నియోజికవర్గంలో రైతులకు సాగునీరు,ప్రజలకు తాగునీరు అందుతాయన్నారు.అప్పుడు నియోజికవర్గం అభివృద్ధి చెందుతుంన్నారు.సమస్యలపై నాయకులు,కార్యకర్తలు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారికి సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి,యువనేత హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి,వీరసేనారెడ్డి,ఉప సర్పంచ్ సవారప్ప,మల్లికార్జున,గోపాల్,చిన్ననాగయ్య,శేక్షావలి గజమాలతో సత్కరించారు.ఆనంతరం గ్రామంలో వీధులో పర్యటించి సుపరిపాలను తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివ యాదవ్,రాష్ట్ర వాల్మికి ఫెడరేషన్ ఛైర్మన్ బోజ్జమ్మ,,రామచంద్రరెడ్డి,గోవిందగౌడ్,మీనాక్షినాయుడు,రామలింగరెడ్డి,ఎన్‌సి శివప్రకాశ్,పంపాపతి,ఎర్రిస్వామి,అబ్దుల్ సుభాన్,ఆదాం,ఎండిహళ్లి సుధాకర్,కాడప్ప,ఎల్లార్తి మల్లికార్జున, దుర్గప్ప,కాళింగ,శేషన్న,శ్రీకాంత్‌రెడ్డి,పంపారెడ్డి,సత్యానారాయణరెడ్డి, నబిరసూల్,యూత్ నాయకులు,బిజేపీ,జనసేనా,గ్రామాల నుండి పెద్ద ఎత్తున కూటమి కార్యకర్తలు హజరైయ్యారు.

# బిఎల్ఓలకు శిక్షణ




బిఎల్‌ఓలతో ఏఆఆర్‌ఓ, తహశీల్దార్ ఆంజనేయులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలంలోని బిసి స్టడీ హాల్ నందు రెండవ బ్యాచ్‌లో 50మంది బిఎల్‌ఓలకు బుధవారం శిక్షణ ఇచ్చినట్లు ఏఈఆర్‌ఓ, తహశీల్దార్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆద్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బిఎల్‌ఓలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఏఈఆర్‌ఓ, తహశీల్దార్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించి అస్సేస్మెంట్ పరీక్ష ఆన్‌లైన్ నందు నిర్వహించి సంబంధిత 50మంది బిఎల్‌ఓలకు సర్టిఫికేట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో బిఎల్‌ఓలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిప్యూటీ తహశీల్దార్ విష్ణు ప్రసాద్, ఎలక్షన్ డిటీ అనురాధ, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ అభివృద్ధిలో ఉత్తమ ప్రగతి కనబరిచిన వారికి బహుమతులు




రెడ్ క్రాస్ ఛైర్మన్ రామారావుతో నంద్యాల టీం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రెడ్‌క్రాస్ సంస్థ అభివృద్ధిలో తమ ప్రగతి కనబరిచిన కలెక్టర్‌కు, సభ్యులకు గవర్నర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారని నన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నేషనల్ గ్రీన్‌కార్డ్ కోఆర్డినేటర్ చెక్కలం మద్దిలేటి తెలిపారు. విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రానికి ఎల్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన ఏజీఎంలో ఏపి గవర్నర్, రాష్ట్ర రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నజీర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఏటీఎం సమావేశానికి రెడ్‌క్రాస్ ఛైర్మన్లు, కార్యవర్గ సభ్యులు హాజరై గతంలో అమలైన నిర్ణయాలకు భవిష్యత్తు ప్రణాళికలకు ఆమోదం గురించి తెలుసుకున్నారు. అనంతరం సభ్యులకు బహుమతి ప్రధానం చేశారు.

# సుపరిపాలనలో ముందడుగు కూటమి ప్రభుత్వానిదే : ఎమ్మెల్యే బుడ్డా

**– పట్టణంలోని 5 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే బుడ్డా**



ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సుపరిపాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తు అభివృద్ధి పనులు చేపట్టి సుపరిపాలనతో ప్రజలు మెప్పు పొంది ముందుడుగు వేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ వార్డు అయిన నీలితొట్ల వీధిలో ఇంటింటికి ఎమ్మెల్యే బుడ్డా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీఠ వేసి సుపరిపాలన అందించిన ఏకైక ప్రభుత్వం కూటమి అని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు ఉచితంగా సిలిండర్లు ఇవ్వడమే కాక, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన చిన్నారులు చదువుకు దూరం కాకుండా తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలోని ప్రతి చిన్నారికి రూ. 15వేలు ఇవ్వడం జరి గిందన్నారు. ఒక్కో పథకాన్ని అమలు చేస్తు ప్రజల నమ్మకాన్ని సంపా దించామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధికి మారు పేరుగా మార్చి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# కంటి ఆసుపత్రి సేవకు కర్నూలుకు రండి

**– రక్తం కలుషితమైన వారికి కూడా ఆపరేషన్లు**

**– ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు**




**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ ప్రాంతీయ కంటి వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ప్రతిరోజు కంటి ఆసుపత్రి నందు 350నుండి 400వరకు ఓపిలు నిర్వహిస్తున్నామన్నారు. రోజుకు 20నుండి 30వరకు కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం సదరం కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిలో ఇద్దరు లేక ముగ్గురు హెచ్‌ఐవి, హెచ్‌సివి, ఏబిఎస్ ఏసిడి వారు కూడా ఉన్నారన్నారు. వారికి ప్రత్యేక పరికరాల ద్వారా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏ ప్రైవేటు ఆసుపత్రిలోనైనా సిరో పాజిటివ్(రక్తం కలుషితమైన వారికి) కేసులను అడ్మిట్ చేసుకుని ఆపరేషన్ నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఎమర్జెన్సీ కేసులకు అన్ని వేళల వైద్యం అందిస్తున్నామన్నారు. ఆదివారం కూడా ఒక యూనిట్ చీఫ్ డాక్టర్ అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. వారంలో సోమ, మంగళ, బుధ, గురు వారాల్లో కంటికి చూపించుకునే పేషెంట్లు ఎక్కువగా ఉంటారని, శుక్ర, శని, ఆదివారాల్లో తక్కువగా ఉంటారన్నారు. జిల్లా ప్రజలందరు కర్నూలు ప్రభుత్వ కంటి వైద్యశాలను సంప్రదించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# శ్రీ కామేశ్వరీ అమ్మవారికి చీరె,సారె సమర్పణ



సారె తీసుకొని వస్తున్న మహిళలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి, గరుడనంది క్షేత్రంలో వెలిసిన శ్రీలలి తా త్రిపుల సుందరి అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధలతో చీరె, సారె సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మహా నంది గ్రామంలోని దేవస్థానం కాలనీ, ఈశ్వర్‌నగర్ కాలనీలకు చెందిన దాదాపు 100 మంది మహిళలు ఉత్సవంగా క్షేత్రానికి చేరుకొని చీరె,సారె సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు క్షేత్రానికి చేరుకోగా ఆలయ వేదపండితులు రవి శంకర అవధాని, నాగేశ్వరశర్మలు ఆలయ మర్యాదలతో స్వాగ తం పలికారు. అనంతరం వారు శ్రీ మహానందీశ్వర స్వామివారి కి పట్టువస్త్రాలు, శ్రీ కామేశ్వరి అమ్మవారికి పట్టు చీరె, పసుపు, కుంకుమలు పుట్టించి సారెగా అందజేశారు. సారె తీసుకొని వచ్చిన మహిళలకు ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వచనాన్ని అందించారు. స్వామివారి ప్రసాదాలను అందించారు. అంతకు ముందుగా క్షేత్ర పరిధిలోని శ్రీ గరుడనందీశ్వర స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు అందజేశారు. అర్చకులు నాగసాయిఫణింద్ర మహిళలచే కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల పురోగతి పై అధికారులకు శిక్షణ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పురోగతిపై అన్ని శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో మేరీ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వివిధ శాఖల అధికారులకు ట్రైనర్లు పార్థసారధి, చిన్న స్వాములు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మేరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2023 –2024 గ్రామ పంచాయతీల పురోగతిపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఆ ఏడాది కాలంలో గ్రామ పంచాయతీలలో పురోగతి ఏలా ఉంది అన్నా విషయాలపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి పరిశీలించాల్సి ఉందని అన్నారు. మౌళిక సదుపాయాలపై విచారణ జరిపి నివేదికలను సంబంధింత అధికారులకు సమర్పించాల్సి ఉందని అన్నారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలలో నెలకొన్న మౌళిక సదుపాయలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో వైద్యులు దీపనాగవేణి, జుబేర్, పంచాయతీ రాజ్ ఏఈ మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో యూరియా



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న ఏవో

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని తిమ్మాపురం సహకార సంఘం సొసైటీ ద్వారా యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన యూరియా గోదాములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అవసరాల నిమిత్తం రసాయనిక ఎరువులను సకాలంలో అందిస్తామని తెలిపారు. అవసరాన్ని బట్టి సహకార సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించినా ప్రైవేటు డీలర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేటు డీలర్లు విక్రయించే ప్రతి ఎరువులకు బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అన్నారు. ఈ పాస్ ద్వారానే క్రయ, విక్రయాలు జరపాలని అన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. వీరి వెంట సొసైటీ సీఈవో వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం 10 జూలై 2025

# గడివేములలో సార్వత్రిక సమ్మె విజయవంతం.. సిఐటియు



**గడివేముల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గడివేములలో దేశవ్యాప్త సార్వత్రికసమ్మె సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం వివో ఏలు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని పాత బస్టాండ్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ వెంకటరమణ వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కమిటీసభ్యులు ఎం.నరసింహనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మెలో ఇంత పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని తమ ముఖ్య డిమాండ్ల 10 గంటల పని విధానాన్ని రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని కొన సాగించాలని స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26 వేలు రూపాయలు ఇవ్వాలని రవాణా రంగ కార్మికుల చట్టాన్ని బివిన్ ఎస్ రద్దు చేయాలని అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రైవేటు రంగం ఆపాలని సిపిఎస్ జిపిఎస్ రద్దుచేసి ఓపి ఎస్సు అమలు పరచాలని వారు కోరారు. చేయనిసమక్షంలో మరిన్ని పోరాటాలు చేసి దేశవ్యాప్తంగా ఉండే కార్మిక కర్షక లోకాన్ని ఏకం చేస్తామని అన్నారు. అంగన్వాడీ వర్క ర్స్ యూనియన్ లీడర్స్ వసంతమ్మ రాము లమ్మ ఆశావర్క ర్స్ లీడర్స్ చెన్నమ్మ ఆశాభి మహేశ్వరమ్మ వెంకటేశ్వర్లు మద్దిలేటి భాష బొల్లవరం నాయక్ ఆటో వర్కర్స్ యూని యన్ సోమన్న గోకర్‌సాహెబ్‌మల్లీ మరియు కొంతమంది ఆటో కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఉత్సాహంగా..సుపరిపాలనలో తొలి అడుగు

**గ్రామాలలో ఉత్సాహంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే గిత్త**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని మాసాపేట గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగుకార్యక్రమానికి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ఉత్సాహంగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. బుధవారం మాసాపేటలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్తులకు ఎమ్మెల్యే గిత్త వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు అన్ని పథకాలు అందేలా చేస్తామని హామీఇచ్చారు. ప్రజల ఆలోచనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఉచిత గ్యాస్ సిలిండర్ ,రూ.4వేలు ఒకేసారి పెన్షన్ ఇవ్వడం తల్లికి వందనము ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ సంవత్సర పాలనలోనే సంక్షేమపథకాల అందరికీ అందుతున్నాయి అన్నారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయి



ఇంటింటికి తిరుగుతున్న ఎమ్మెల్యే గిత్త ,కాతా

11 సీట్లకే పరిమితమైన బుద్ధి రాలేదని చంద్రబాబు ప్రజలకు చేసిన మంచి పనులను ఓర్వలేక జగన్ రీకాల్ చంద్రబాబు అనే కార్యక్రమం నిర్వహించడం సిగ్గుచేటని ఎమ్మెల్యే గిత్త జయసూర్య విమర్శించారు. ఈ కార్యక్రమంలో కమతం రాజశేఖర్ రెడ్డి కమతం వీరారెడ్డి , ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో దశరథ రామయ్య అగ్రికల్చర్ ఆఫీసర్ పీరునాయక్ , అధికారులు సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యువనేత జయమనోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ సంబరాలు చేసుకుంటున్న వైసీపీ శ్రేణులు

**ఆదోనిటౌన్, మేజర్ న్యూస్:** మాజీఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, వైసీపీ యువనేత జయమనోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఆదోని పట్టణంలో ఘనంగా జరిగాయి. వైయస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు దేవా, వైసీపీ నాయకుడు సన్నీ ఆధ్వర్యంలో స్థానిక వైసీపీ కార్యాలయంలో పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జయమనోజ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయన పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనకు కష్టం ఉందని సహాయం కోరిన ప్రతి ఒక్కరికీ చేయూతనిచ్చిన మంచిమనసున్న యువరాజు మా జయమనోజ్ రెడ్డి అంటూ స్వీట్లు పంచుకుని ఎంతో సందడి చేశారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆయన తనయుడు జయమనోజ్ రెడ్డిలు ఇద్దరూ పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడ్డారన్నారు. అలాంటి యువనేత ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజాశీసులతో జయమనోజ్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. తాము సాయి కుటుంబం వెంట నడుస్తున్నందుకు తామెంతో గర్విస్తున్నామంటూ ఆనందంతో జయమనోజ్ రెడ్డిపై వైసీపీ శ్రేణులు ఘనంగా తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, వైసీపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ నారి, ప్రధాన కార్యదర్శులు తాయన్న, గంగాధర్, గాజుల నాగరాజు, లక్ష్మణ్, నల్లారెడ్డి, ఏసోబు, టౌన్ ప్రచార అధ్యక్షుడు నారాయణ, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోసం మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

**– ప్రార్థనా మందిరాలలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తాం**



మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని ప్రార్థనా మందిరాలకు వచ్చే భక్తుల కోసం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్‌ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. బుధవారంనాడు అవుకు రహదారిలోని సాయిబాబా ఆలయంలో సొంత నిధులతో ఉచిత కూలింగ్ మినరల్ ప్లాంట్‌ను బి.సి రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు కీ.శే. బి.సి గుర్రెడ్డి, బి.సి లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ఉచితంగా కూలింగ్ మినరల్ ప్లాంట్‌లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందు కోసం తన సొంత నిధులతో భక్తులకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో మినరల్‌వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా ప్రార్థనా మందిరాల వారి కోరిక మేరకు 100 నుండి 1500 లీటర్ల కెపాసిటి గల ప్రీమియం క్వాలిటి వాటర్‌ప్లాంట్‌తోపాటు 80లీటర్ల కెపాసిటి గల కూలింగ్ వాటర్ మెషీన్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీరామ సుబ్రమణ్యం , బలరామయ్య, గాధంశెట్టి వేనుగోపాల్, గుండా శ్రీనివాసులు, మద్దిలేటి రెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, గుండా రవికుమార్, జక్కా నాగరాజు, బచ్చు శరత్‌చంద్ర కుమార్ , బచ్చు రమేష్ , ముత్తుకూరు జీత్‌కుమార్, ఎన్. శివయ్య, శ్రీనివాసరావు, సాయిరాం, మధు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

**అవుకుమేజర్,న్యూస్ః** కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుతో భాగంగా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి సెంటర్‌లో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అద్యక్షులు నాగాంజనేయులు అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎఐటిసి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ డి. శివ బాలకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలగజేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను కాపాడాలని 10గంటల పని విధానాన్ని రద్దు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ధరలకు అనుగుణంగా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని సమగ్ర చట్టం చేయాలని ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ఉద్యోగుల పని భారాన్ని తగ్గించాలని 2019 తర్వాత వచ్చిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ కార్మిక హక్కులను కాపాడాలని తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని బాలకృష్ణ డిమాండ్ చేశారు.

## ప్రజాసంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం..- విజయభాస్కర్ యాదవ్



ప్రజలకు వివరిస్తున్న తెలుగుదేశం నాయకులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రజాసంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆళ్లగడ్డ పట్టణ 152వబూత్ ఇంచార్జి తాలుకా యాదవ సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ యాదవ్ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని 152వ బూత్‌లో బుధవారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమాలఖిలప్రియ అదేశాల మేరకు సీనియర్ నేత భార్గవరామ్ సూచనల మేరకు ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీమేరకు అధికారంలోనికి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచి తెలుగుదేశం ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నదన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండ్లను ఉచితంగా అందజేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రజల్లో విశ్వాసం చూరగొన్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుచ తప్పకుండ అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. తల్లికి వందనం రెండవ విడత అందించడం ఇందుకు నిదర్శనమన్నారు. నరసింహారెడ్డి, చరణ్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# కోర్టు భవన నిర్మాణానికి స్థల పరిశీలన



న్యాయవాదులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరుకు సబ్ కోర్టు, అడిషనల్ కోర్టు మంజూరు పట్ల భవనాల నిర్మాణానికిన్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి బుధ వారం స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేబీవీ మాట్లాడుతూ జ్యూడిషల్ వ్యవస్థ అత్యంత ముఖ్యమైనదని, శాశ్వత భవనాలు నిర్మాణానికి మూడు చోట్ల స్థలాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాడు నా తండ్రి మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి కోర్టు నేటి వరకు కొనసాగుతుందని గుర్తు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా, సీనియర్ న్యాయవాదులు లక్ష్మీనారాయణ రెడ్డి, మల్లికార్జున, వెంకటేష్ రెడ్డి, న్యాయవాదులు రామకృష్ణ నాయుడు, ఆనంద్, మురళీకృష్ణ, నాగన్న, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మిడుతూరు గైనకాలజిస్ట్ గా డాక్టర్ సుష్మ

**మిడుతూరుమేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంనకు వైద్య శాఖలో ప్రభుత్వం జరిపిన సాధారణ బదిలీలలో సామాజిక ఆరోగ్య కేంద్రం నకు జనరల్ సర్జన్ విభాగం నందు డాక్టర్ అశ్విన్ కుమార్ మరియు గైనకాలజిస్ట్ గానందు డాక్టర్ సుష్మ బదిలీపై ఇక్కడ కిరావడం జరిగినది డాక్టర్ అశ్విన్ కుమార్ ఓర్వకల్లు నుండి మిడుతూరుకు గైనకాలజిస్ట్ డాక్టర్ సుష్మ అవుకు మండలం నుండి మిడుతూరు మండలానికి బదిలీపై వచ్చారు. మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారు .కావున మిడుతూరు మండల గ్రామల ప్రజలు మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం యొక్క సేవలను వినియోగించుకోవలసిందిగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. తిరుపతి కోరారు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించడానికి అన్ని విభాగాలకు వైద్యులు అందుబాటులో ఉంటారు అత్యవసర వైద్యం కోసం కూడా మిడుతూరు సమాజికఆరోగ్య కేంద్రం ముందుండి నడిపిస్తుందని డాక్టర్ తిరుపతి అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం..ఎంపీడీవో, డాక్టర్



**పాములపాడు మేజర్ న్యూస్ :** మొక్కలను నాటుతూ పర్యావరణ పరిరక్షణ కాపాడుకుంటూ జీవిద్దామని, ఎంపీడీవో చంద్రశేఖర్ డాక్టర్ నాగలక్ష్మి, పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోనూ, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో కొబ్బరి మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ గురించి చేసే అభివృద్ధి ఏదైనా పర్యావరణాన్ని కాపాడుకుంటూ విశాల పరచాలన్నారు. కాలుష్య నియంత్రణతో భవిష్యత్ తరాలకు పునాది వేసిన వారమవుతున్నారు. పచ్చని ప్రకృతి ఒడిలో గ్రామాలను ఉంచేందుకు కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులు నాయకుల సేవలపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కొత్తదనం నిండిన సేవాధృక్పదాలతో, పర్యావరణ పరిరక్షణ ప్రేమికులుగా జీవిస్తూ భవిష్యత్ తరాలకు ఉపాధిని కల్పించే మొక్కలను ప్రతి ఒక్కరు నాటాలని ఆయన ఆకాంక్షించారు. సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ పురోగతి సూచిక పై శిక్షణ



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** పంచాయతీ పరోగతి సూచిక వర్షన్ 2.0 పై శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఏ.ఎన్.ఎంలకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో పి.ఆర్.ఏ.ఈ జాకీర్ హెస్సేన్,ఆర్.డబ్ల్యూస్ ఏఈ కె.హరినాథ్ నాగసులోచన,ఏఓ కె.మహేంద్ర,ఏ.పి.ఎం కె.మహేశ్వరయ్య,ఈఓఆర్‌డి మంజుల,ఇంకా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలాలి పీర్ల ఊరేగింపు

-ఆకట్టుకున్న యువకుల విన్యాసాలు -150 కేజీల గుండును ఎత్తిన యువకుడు



పీర్లను ఊరేగిస్తున్న భక్తులు, 150 కేజీల గుండు ఎత్తుతున్న రహంతుల్లా

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెద్ద కటికే వీధిలో బుధవారం మౌలాలి పీర్ల ఊరేగింపు జరిగింది. స్థానిక పీర్ల చావిడి దగ్గర భక్తులు చక్కెర చదివింపులు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఫాతేహాలు చేశారు. పీర్ల చావిడి నుంచి గోనెగండ్ల రోడ్డు, ఫరాష్ బజార్ మీదుగా వీధుల గుండా మౌలాలి పీర్లను మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం పీర్ల చావిడి దగ్గర యువకులు నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కర్రసాము, అగ్నిగోళాన్ని తిప్పడం, కాడిమాను విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రహంతుల్లా అనే యువకుడు 150 కేజీల గుండును ఎత్తి శభాష్ అనిపించుకున్నాడు. ఈ కార్యక్రమంలో పెద్దలు బందే నావాజ్, రసూల్, అమిర్, షరీఫ్, జాకీర్, హనీఫ్, ఖాజా, సాబీర్, ముల్లా సలీం, రహంతుల్లా, అసీఫ్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# బాలాపురంలో భారీ దోపిడి..


బాదితుడు ఎం.కృష్ణమోహన్‌రెడ్డి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని సర్పరాజపురం మజర గ్రామ పంచాయతీ బాలాపురం గ్రామానికి చెందిన ఎం.కృష్ణమోహన్‌రెడ్డి ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియనివ్యక్తులు ఇంట్లోకి చొరబడి రూ. 1.10లక్షలు, మూడు తులాలబంగారు, 20 తులాల వెండి, రూ. 10లక్షలకు సంబందించిన బాండ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళినట్లు బాదితుడు ఎం.కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి వర్షం కురుస్తుండటంతో మరొకచోట కోడుకు నివాసం దగ్గరకు నిద్రించడానికి వెళ్ళాడు. బుధవారం ఉదయం వచ్చి చూడగా బీరువా చిందరవందరంగా పడి ఉండడంతో చూసి ఇంట్లో ఉన్న వస్తువులను పరిశీలించడంతో బంగారు, నగదు, బాండ్లు చోరికి గురైనట్లు నిర్ధారించుకొని వెల్దుర్తి పోలీసుస్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు గ్రామానికి చేరుకొని చోరికి గురైన ప్రదేశాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎస్.హెచ్ ఎర్రగుడి గ్రామ మాజీ సర్పంచ్ మృతి



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎస్.హెచ్ ఎర్రగుడి గ్రామ మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు వై.సురేంద్రనాథ్‌రెడ్డి(58) అనారోగ్యంతో మృతి చెందారు.గత పది రోజుల కిందట తీవ్రఅనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను కర్నూలు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.అక్కడ కోలుకోనలేక మంగళవారం సాయంత్రం మృతి చెందారు.రెండు పర్యాయాలు గ్రామ సర్పంచ్‌గా సాగునీటి సంఘం అధ్యక్షులుగా వై.సురేంద్రనాథ్‌రెడ్డి ఎన్నికై సేవలు అందించారని ఆ గ్రామస్తులు తెలిపారు.మృతుని భౌతికా యం పై పలువురు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మంచి నాయకుడిని కోల్పోయామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఆలంకొండ ఎస్.కె.నబీ సాహెబ్, మండల టీడీపీ అధ్యక్షులు కటారుకొండ మర్రి శ్రీరాములు,సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, మాధాపురం యూ.గురుస్వామి, బోయబొంతిరాళ్ళ రఫి,రవి ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భార్య పుట్టింటికి వెళ్ళిందని భర్త ఆత్మహత్య



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా నందికొ ట్కూరు మండల పరిధిలోని శాతన కోటలో బుధవారం విషా ద ఘటన చోటుచేసుకుంది. శాతనకోట గ్రామానికి చెందిన ఇస్మాయిల్(30) వంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకు ని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మకూరు మండలంలోని వెంక టాపురం గ్రామానికి చెందిన ఫైజున్‌తో మృతునికి ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది.భార్యాభర్తల మధ్య తరచు గొడవలు జరగడంతో భార్య వారం క్రితం పుట్టింటికి వెళ్ళిందని గ్రామ స్తులు తెలిపారు. దీంతో మనస్తాపం చెందిన ఇస్మాయిల్ ఒంటి పై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. కేకలు వేయడంతో స్థానికులు గమనించి మంటలు ఆర్పివేశారు. అంబులెన్సులో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. శరీరం పూర్తిగా కాలిపోయింది.ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి ఇద్దరు సంతానం.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల అభివృద్ధి

మంచి ప్రభుత్వానికి గడప గడపలో ప్రజాశీర్వాదం..

**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** ఏడాదిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభిస్తుందనిమాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు అన్నారు.బుధవారం చెన్నంపల్లి గ్రామంలో పర్యటించి "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంసం నుండి వికాసం వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పయనిస్తుందన్నారు.తల్లికి వందనం పథకం, దీపం పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు,పింఛన్లు పెంపు, రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సులో మహిళాకు ఉచిత ప్రయాణం,రైతులకు అన్నదాత సుఖీభవ,నిరుద్యోగ భృతి అందిస్తామని వారు పేర్కొన్నారు. ఏడాదిలోని



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, మాజీ ఎంపీపీ కొమ్ముమెంకటేష్,వెంకటస్వామి,మాబాషా, రాజేంద్ర గౌడ్ కోటేశ్వర గౌడ్,శ్రీనివాసులుగౌడ్,బాలన్న, మిద్దె వెంకటేష్,బర్మా వీరేష్, వల్లే వెంకటేష్,కృష్ణయ్య, రాంపల్లి శ్రీనివాసులు,ఫీల్డ్ అసిస్టెంట్ దేవేంద్ర, అక్బర్, రామయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ పేషెంట్లను దత్తత తీసుకున్న ఉపాధ్యాయులు



రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న టీచర్లు బృందం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించడంతోపాటు సామాజిక సేవలలోనూ వారు ముందుంటున్నారు. టీబీ వ్యాధి సోకిన రోగులకు పోషకాహారం అందించాలన్న లక్ష్యంతో వారిని దత్తత తీసుకునేందుకు ఆదోని పట్టణంలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్ ఉపాధ్యాయుల బృందం ముందుకు వచ్చింది. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్ ఉపాధ్యాయులైన నిరంజన్ కుమార్, ఫయాజుద్దీన్, మీనాక్షి, నిఖితల బృందం 15మంది టీబీ వ్యాధిగ్రస్తులను డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతి సమక్షంలో దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శేఖన్ భాను మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. దాతల సహకారంతో నెలకు వెయ్యి రూపాయల విలువైన పౌష్టికాహార కిట్లను టీబీ రోగులకు ఆరు నెలల పాటు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. టీబీ రోగులను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. అయితే క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బాబురాజు, ఇందిరా దోరతి, జ్ఞానేశ్వరి, మేరీ, భాస్కర్, టీబీహెచ్ వి.సుబ్బమ్మ బాయి, పద్మావతి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓలను కించపరచిన నంద్యాల ఆర్డీఓ

విలేకరులను దురుసుగా ప్రవర్తించిన ఆర్డీఓ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని వాసవి కళ్యాణ మండపంలో ఇంచార్జి తహశీల్దార్ విజయ్కుమార్ ఆధ్వర్యంలో బీఏలలకు ఒక్క రోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాస్టర్ ట్రైనర్ సునిల్ బిఎలీఓలకు శిక్షణకు సంబంధించి సమాచారం సరిగ్గా తెలపలేదని, ఇందుకేనా మీకు ప్రభుత్వం శిక్షణకు డిల్లికి పంపింది అనిఅతనినివెటకారంగామాట్లాడారు. అంతే కాకుండా శిక్షణా కార్యక్రమానికి ఆల స్యంగా వచ్చారని,శిక్షణలో మాస్టర్ ట్రైనర్ విధి నిర్వహణకు సంబంధించిన శిక్షణకు వివరా




లు నమోదు చేసుకోవటానికి డైరీలు, నోట్ బుక్స్ తెచ్చుకోకుండాఏలా వస్తారని, నోట్ బుక్స్‌తెచ్చుకోనివిఆర్‌ఓలను, నంద్యాల ఆర్డీఓవారిని విద్యార్థులలాగానిలబెట్టి వారికి పోడుపు కథలు చెప్పి కించ పరచి శిక్షణా కార్యక్రమాన్ని కొనసాగించ కుండ మధ్యలోనే ఆయన వెళ్ళిపోయారు. బిఎల్‌ఓల శిక్షణా కార్యక్రమానికి న్యూస్ కవరేజ్ కోసం ఇంచార్జి తహశీల్దార్ విజయ్ కుమార్



మిడియా మిత్రులను ఆహ్వానించారు. న్యూస్ కవరేజ్కు వెళ్లిన మిడియామిత్రులపై ఆర్డీఓ దురుసుగా ప్రవర్తిం చి.కార్యక్రమం మా సిబ్బందికిసంబంధిం చింది. మీడియా వారిని ఎవరు ఆహ్వానించారు. మీరు బయటికి వెళ్ళండని గట్టిగ అరుస్తూ గదమాయించారు. ఈ అదికారి దురుసు ప్రవర్తనపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు మీడియా ప్రతినిధులు తెలిపారు.

# అభివృద్ధి, ప్రజారోగ్యం సాధ్యం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:**


పనులను పర్యవేక్షిస్తున్న జడ్పి సిఈఓ నాసరరెడ్డి

చెత్త నుండి సంపద తయారీతో అభివృద్ధి, ప్రజారోగ్యం సాధ్యం అవుతుందని జడ్పి సిఈఓ నాస రరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోవర్ధన గిరి, బింగిదొడ్డి గ్రామాలలో జరుగుతున్న తడి, పొడి చెత్త సేకరణ, పారిశుద్య నిర్వహణ కార్యక్రమాన్ని ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐవిఆర్ ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుంచి చెత్త సేకరణపై అందుతున్న సమాధానాలు, సమస్యల పరిష్కారాలపై వివరించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పారిశుద్య కార్మికులు చెత్త సేకరణ కార్యక్రమాన్ని బాద్యతగా చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట సెక్రటరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు – ఏడిఏ

**పత్తికొండ, మేజర్ న్యూస్:** దుకాణదారులు రైతులకు ఎరువులు ఎమ్మార్పి రేటుకంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ మోహన్ విజయ్ కుమార్, ఏఓ వెంకటరాముడులు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ఎరువుల నిల్వలను, రికార్డులను వారు తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఎరువులు కొనుగోలు చేసే రైతులు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అధిక ధరలకు అమ్మిన బిల్లులు ఇవ్వకపోయినా రైతులు ఫిర్యాదు చేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్, శ్రీనాథ్‌లు పాల్గొన్నారు.



సూర్య

గురువారం | 10 జూలై 2025

# నంద్యాల రైతునగర్‌లో..
# ఏం జరుగుతోంది..!





కత్తి శ్రావణిరెడ్డి


డా. మధుసూదన్‌రావు


వేణుగోపాల్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల రైతు నగరంలో రూ. కోట్ల విలువైన స్థలం వద్ద ఏమి జరుగుతోంది. నంద్యాలలో ప్రముఖ వైద్యుడు మధుసూదన్‌రావు టార్గెట్ అయ్యారా! ఆయన చుట్టు ఉచ్చు బిగించే కుట్ర కోణం ఏమైనా జరుగుతుందా! కోర్టులో వివాదాస్పద స్థలం చుట్టు కంచె ఎలా ఏర్పాటు చేశారు ... స్థలం వద్ద విస్తృతమైన ఏర్పాట్లలో అంతర్యం ఏమిటి! ఇందులో సూత్రదారులు ఎవరూ పాత్రదారులు ఎవరూ అన్నదానిపై నంద్యాల జిల్లా కేంద్రంలో తీవ్ర స్థాయిలో చర్చ సాగుతోంది. డా. మధుసూదన్‌రావు ఫిర్యాదుపై పోలీసులు శ్రావణిరెడ్డితోపాటు కేసు నమోదు చేసినా వేణుగోపాల్‌రెడ్డికి ఈ స్థలానికి ఉన్న సంబంధం ఏమిటి, మధుసూదన్‌రావుకు అమ్మిన యజమానులను ఎవరైనా బెదిరిస్తున్నారా అన్న ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. తాజాగా కత్తి శ్రావణిరెడ్డి మార్కెట్ యార్డు చైర్మెన్ గుట్టుపల్లె హరిబాబుపై కబ్జా ఆరోపణలు చేయడంతో కొత్త వివాదానికి తెర లేచింది. ఇప్పటికే ఆ స్థలం తన పూర్వికులదని చెబుతున్న కత్తి శ్రావణిరెడ్డి పై ఒక క్రిమినల్ కేసు, ఆమెతోపాటు వేణుగోపాల్‌రెడ్డిపై మరో క్రిమినల్ కేసు నమోదు కాగా, డా. మధుసూదన్‌రావు శ్రావణిరెడ్డిపై పరువు నష్టం దావా కేసు వేశారు. శ్రావణిరెడ్డి డా. మధుసూదన్‌రావుతోపాటు ప్రక్కనే ఉన్న తోట కుటుంబీకులపై కోర్టులో దావా చేశారు. ఇప్పటికే నంద్యాల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఆర్‌ఓఆర్ కేసులో కత్తి శ్రావణిరెడ్డికి ఎలాంటి హక్కు లేదని తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదంతా నాణానికి ఒకవైపు కనిపిస్తుండగా మరో వైపు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ స్థలంపై రోజుకో వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాలలో ప్రముఖ వైద్యుడిగా సేవలు అందిస్తున్న మధుసూదన్‌రావుకు ప్రస్తుతం వివాదం నడుస్తున్న ప్రాంతంలో 7.39 ఎకరాలను పలువురి వద్ద కొనుగోలు చేశారు. అందులో కత్తి శ్రావణిరెడ్డి తమ పూర్వికులకు చెందిన 2.61 ఎకరాలను డా. మధుసూదన్‌రావు కబ్జా చేశారని ఆరోపిస్తున్నారు. గతంలో ఇందుకు సంబంధించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో నంద్యాల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఓఆర్ కేసు నడిచింది. కత్తి శ్రావణికి ఎలాంటి హక్కు లేదని తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు. స్థలం వద్ద పలు మార్లు శాంతి భద్రతల సమస్య తలెత్తిన ఘటనలు లేకపోలేదు. కత్తి శ్రావణిరెడ్డితోపాటు ఆమె రక్తసంబంధీకులు డా. మధుసూదన్‌రావుతోపాటు తోట కుటుంబీకులకు చెందిన 4 ఎకరాలు తమదంటూ 2024లో కోర్టును ఆశ్రయించారు. తాజాగా హరిబాబు తమకు చెందిన 58 సెంట్లను కబ్జా చేశారని ఆరోపించారు. శ్రావణిరెడ్డి పాత్రికేయుల సమావేశం వివాదాస్పదమైనదిగా చిత్రీకరిస్తున్న స్థలం వద్ద ఏర్పాటు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ స్థలం చుట్టు కంచె ఏర్పాటు చేసి ఆ స్థలం తనదంటూ బోర్డును ఆమె ఏర్పాటు చేశారు. స్థలం వద్ద విస్తృతమైన ఏర్పాట్లు చేయడం స్పష్టంగా కనిపిస్తుంది. శ్రావణిరెడ్డి పాత్రికేయుల సమావేశంలో మధుసూదన్‌రావు స్థలం వద్దకు ఎందుకు రావడం లేదని పలు సార్లు ప్రశ్నించారు. కోర్టులో రెండు వివాదాలతోపాటు రెండు క్రిమినల్ కేసులు నడుస్తుండగా కంచెతోపాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో సూత్రదారులు, పాత్రదారులు ఉన్నారన్న చర్చ జరుగుతోంది. రాష్ట్ర సచివాలయ ఉద్యోగిగా చెబుతున్న వేణుగోపాల్‌రెడ్డికి ఈ స్థలానికి ఉన్న సంబంధం ఏమిటన్న దానిపై కొత్త చర్చకు తెర లేచింది. మధుసూదన్‌రావును ఎలాగైనా స్థలం వద్దకు రప్పించి క్రిమినల్ కేసులు నమోదు అయ్యేలా కుట్ర కోణంలో వ్యూహం ఉన్నట్లుగా డా. మధుసూదన్‌రావు ఆరోపిస్తున్నారు. రూ. కోట్ల విలువైన స్థలంపై రోజుకో వివాదం నడుస్తున్నా అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టబోతుందన్న దానిపై సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తుంది.

- ప్రముఖ వైద్యుడు మధుసూదన్‌రావు టార్గెట్ అయ్యారా !
- రూ. కోట్ల విలువైన స్థలంపై రోజుకో వివాదం
- వైద్యుడి చుట్టూ ఉచ్చు బిగించే కుట్రా !
- కోర్టులో వివాదాస్పద స్థలం చుట్టూ కంచె
- స్థలం వద్ద విస్తృతమైన ఏర్పాట్లు
- సూత్రధారులు ఎవరు..? పాత్రదారులు ఎవరూ..?
- ఎవరీ వేణుగోపాల్‌రెడ్డి ..?
- అధికార యంత్రాంగం వ్యూహం ఏమిటి ..?


స్థలం వద్ద కంచె ఏర్పాటు చేసిన దృశ్యం

## ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఓల పాత్ర కీలకం

**– కర్నూలు నియోజకవర్గ ఆర్ఓ, కమీషనర్ యస్.రవీంద్రబాబు**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో బిఎల్‌ఓల పాత్ర చాలా కీలకమైందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆద్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బిఎల్‌ఓలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బిఎల్‌ఓలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నుండి 6రోజుల పాటు బిఎల్‌ఓలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఒక్కోరోజు 50మందికి చొప్పున 258మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం 30మార్కుల పరీక్ష పెట్టి సర్టిఫికేట్ అందచేస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిటీ ధనుంజయ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూరు బాష, ఆర్ఐ రాజు, సీనియర్ అసిస్టెంట్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదు

**– కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**


మాట్లాడుతున్న కుడా ఛైర్మెన్ సోమిశెట్టి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** వైసిపి నేతలు మహిళలను టార్గెట్ చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన స్వగృహం నందు విలేకర్లతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతి కుటుంబంలో మహిళలు ఉన్నారనే విషయాన్ని వైసిపి నేతలు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ దేశం, ఆ రాష్ట్రం, ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందని మన పూర్వికులు చెప్పిన అక్షర సత్యాలను వైసిపి పెద్దలు గ్రహించాలన్నారు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తన చెల్లి, తల్లి, బాబాయి కూతురైన సునితాను హీనాతిహీనంగా సొంత ఇంటి నుండి వెళ్లగొట్టిన మహా ప్రబుద్ధుడు జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు మహిళలను గౌరవించే సంస్కృతిని అలవాటు చేసుకోవాలని కోరారు.

## ప్రజాభిష్టాం మేరకే ఏపీలో కూటమి సుపరిపాలన

**– ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజాభిష్టం మేరకు నేడు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సుపరిపాలన వైపు అడుగులు వేస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ప్యాపిలి పట్టణం, పోతుదొడ్డి, గుడిపాడు, ఏనుగుమర్రి గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ఎమ్మెల్యే కోట్ల వివరించారు. అదేవిధంగా పోతుదొడ్డి గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే కోట్లకు గ్రామ మహిళలు విన్నవించుకున్నారు. గ్రామంలోని ప్రజలు, మహిళలు, చిన్నారులు త్రాగునీటి కోసం గ్రామ శివారులోని పంట పొలాల వద్దనునన బోర్ల వద్దకు వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది. అందుకు ఎమ్మెల్యే కోట్ల స్పందిస్తూ వచ్చే రెండు నెలలో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి త్రాగునీరు తెచ్చేలా చూస్తానని హామిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, ఉమ్మడి కర్నూలు జిల్లా డిసియంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, టిడిపి నాయకులు ఖాజాపీరా, చంద్రపల్లె లక్ష్మినారాయణయాదవ్, తొప్పెల శ్రీనివాసులు, బత్తుల రమేష్‌రెడ్డి, ఆర్‌ఈ.నాగరాజు, మెట్టుపల్లి సుదర్శన్, ఏనుగుమర్రి మోపూరి రామకృష్ణ, మోపూరి రాంభూపాల్, మాజీ సింగిల్‌విండో ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్‌యాదవ్, కొంగనపల్లి మధు, చల్లా వీరాంజినేయులు, అలేబాద్ పరమేష్, గుడిపాడు రాగుల చిన్న వెంకటరెడ్డి, ఓబులేసు, కొమ్మెమర్రి వెంకటరాముడు, ఘణమద్దయ్య, అరిగెల శివశంకర్, సూర్యనారాయణగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలలో గుట్కా విక్రయాలు నిషేధం



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పరిసరాల ప్రాంతాలలో గుట్కా మత్తు పదార్థాలు విక్రయాలు నిషేధమని బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. బుధవారం బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠ శాల పరిసరాలలో ఉన్న కిరాణం షాపులను ఎస్సై జగన్మోహన్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. నిషేధిత గుట్కాలు అమ్ముతున్న ఇద్దరు కిరాణం షాప్ యజమానులకు జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ జగన్మో హన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల 100 మీటర్ల లోపు పరిధిలో ఉన్న కిరాణం షాపులలో ఎటువంటి మత్తు, గుట్కా మాద కద్రవ్యాలు అమ్మకూడదని కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తా మని హెచ్చరించారు. వీరి వెంట సిబ్బంది శివలింగంలు ఉన్నారు.